**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.10.10.2018.**

# భవానీ సేవాదళ్ సేవలు ప్రారంభం - సిబ్బందికి సూచనలు ఇచ్చిన పోలీస్ కమీషనర్ గారు

విజయవాడ ఇంద్రకీలాద్రిపై ది. 10. 10. 2018 నుండి ది. 18. 10. 2018 వరకు జరిగే దసరా వేడుకలు జరుగనున్నాయి. ఈ సందర్భంగా ఉత్సవాలకు విచ్చేసే దివ్యాంగులు మరియు వృద్దులకు అసౌకర్యాలకు గురికాకుండా వారికి సేవలు అందించాలనే సంకల్పంతో ఈ సంవత్సరం 120 మంది పోలీస్ సిబ్బందితో భవానీ సేవాదళ్‌ను నూతనంగా ఏర్పాటు చేసిన సిబ్బందిని పోలీస్ కమీషనర్ గారు వారి సేవలను ఈ రోజునుండి వినియోగించడం జరిగింది. ఈ క్రమంలో భవానీ సేవాదళ్ సిబ్బందిని అధిక మోత్తంలో భక్తుల అసౌకర్యం కలగకుండా ఉండేందకు ముఖ్యమైన ప్రదేశాలలో అనగా అంతరాలయం, హోంటర్నింగ్, ప్రసాదం కౌంటర్లు వద్ద ఉంచడం జరిగింది.

ఈ రోజు నగర పోలీస్ కమీషనర్ గారు భవానీ సేవాదళ్ సిబ్బందికి తగు సూచనలు ఇచ్చి దర్శనానికి వచ్చు దివ్యాంగులు, వృద్దులు మరియు మహిళలకు తగు చేయతనందించ వలసినదిగా సూచించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో అడ్మిన్ డిసిపి శ్రీ జె.బ్రహ్మారెడ్డి ఐపిఎస్, లా & ఆర్డర్-1 డిసిపి శ్రీ డా॥గజరావు భూపాల్ ఐపిఎస్, విజయవాడ క్రైమ్ డిసిపి శ్రీమతి బి.రాజకుమారి ఐపిఎస్, ట్రాఫిక్ డిసిపి శ్రీ రవిశంకర్ రెడ్డి, లా & ఆర్డర్-2 ఏడిసిపి శ్రీ నవాబ్ జాన్, స్పెషల్ బ్రాంచ్ ఏడిసిపి శ్రీ యల్.టి.చంద్రశేఖర్ మరియు పోలీస్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

--xx--